13.06_Thur-Tharanam 1-8.qxd 6/12/2024 8:50 PM Page 1




www.tharanam.net

# తరణం
# THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
**గురువారం** జూన్ 13 2024
శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - గ్రీష్మ ఋతువుజ్యేష్ఠ మాసం - శుక్ల పక్షంతిథి:సప్తమి రా8.56
రకువారం:గురువారం(బృహస్పతివాసరే)
నక్షత్రం:పుబ్బ తె4.57 వరకుయోగం:వజ్రం సా6.36
వరకుకరణం:గరజి ఉ8.05 వరకు తదుపరి వణిజ రా8.56
వరకువర్జ్యం:ఉ11.21 - 1.07
దుర్ముహూర్తము:ఉ9.49 - 10.41
మరల మ3.02 - 3.54
అమృతకాలం:రా9.55 - 11.40
రాహుకాలం:మ1.30 - 3.00
యమగండ/కేతుకాలం:ఉ6.00 - 7.30
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 242 వైఎస్ఆర్/కడప గురువారం 13 జూన్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 242 YSR/KADAPA Thursday, 13 June 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# జీ7 సదస్సుకు ఇటలీ వెళ్లనున్న ప్రధాని

## మూడోసారి బాధ్యతలు చేపట్టాక తొలి విదేశీ పర్యటన



దిల్లీ: జూన్ 12. (తరణం బ్యూరో)ప్రధానమంత్రిగా మూడోవిడత బాధ్యతలు చేపట్టాక నరేంద్ర మోదీ ఈ వారం తన తొలి విదేశీ పర్యటనకు బయలుదేరి వెళ్లనున్నారు.ఇటలీలో జరగనున్న జీ7 అధునాతన ఆర్థికవ్యవస్థల వార్షిక శిఖరాగ్ర సమావేశానికి ఆయన హాజరవుతారు. అపులియా ప్రాంతంలోని బోర్గో ఎగ్నాజియాలో గల ఓ రిసార్టులో ఈనెల 13 - 15 తేదీల మధ్య ఈ సమావేశం జరగనుంది. ఉద్ధృతమవుతున్న ఉక్రెయిన్ యుద్ధం, గాజా సంఘర్షణ ఈ సదస్సులో ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశముంది. అమెరికా, ఫ్రెంచ్ అధ్యక్షులు జో బైడెన్, ఇమ్మానుయేల్ మెక్రాన్‌లతోపాటు జపాన్ ప్రధాని ఫుమియో కిషిద, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తదితర అగ్రనేతలు హాజరుకానున్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా ఒక సెషన్‌కు హాజరై తమ దేశంపై రష్యా జరుపుతున్న దాడిపై చర్చలో పాల్గొంటారు. మోదీ ఇటలీ పర్యటనపై ఇప్పటివరకు ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడకపోయినా ఆయన 13న బయలుదేరి, 14వ తేదీ రాత్రికి మళ్లీ భారత్‌కు చేరుకుంటారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ప్రధానితోపాటు విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్, విదేశాంగ కార్యదర్శి వినయ్ క్వాట్రా, జాతీయ భద్రతాధికారి (ఎన్ఎస్ఏ) అజీత్ డోభాల్‌లతో కూడిన ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం ఇటలీ వెళుతున్నట్లు వెల్లడించాయి. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీతోపాటు పలువురు నేతలతో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. అయితే, దౌత్య విభేదాలు కొనసాగుతున్న వేళ కెనడా ప్రధాని ట్రూడోతో ముఖాముఖి భేటీ ఉ ంటుందా? అనేదానిపై మాత్రం స్పష్టత లేదు. గతేడాది మే నెల హిరోషిమాలో జరిగిన జీ7 సమావేశానికి మోదీ హాజరయ్యారు. జీ7 కూటమిలో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీ, కెనడా, జపాన్ సభ్యదేశాలుగా ఉన్నాయి. ఈ వార్షిక సమావేశానికి భారత్‌తోపాటు ఆఫ్రికా, దక్షిణ అమెరికా, ఇండో-పసిఫిక్ ప్రాంతంలోని 11 అభివృద్ధి చెందుతున్న దేశాల నేతలను ఇటలీ ఆహ్వానించింది. 18న వారణాసికి ప్రధాని..వారణాసి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 18న తన నియోజకవర్గమైన వారణాసికి వెళ్లనున్నారు. అక్కడ 'కిసాన్ సమ్మేళన్'కు ఆయన హాజరవుతారని భాజపా కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఈ సదస్సు అనంతరం ప్రధాని కాశీ విశ్వనాథుణ్ని దర్శించుకొని ప్రార్థనలు చేస్తారు. యోగా జీవితంలో భాగం కావాలి : మోదీజూన్ 21 నాటి పదో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఏకత్వం, సామరస్యాలకు శాశ్వత ప్రతీకగా జరుపుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం ప్రజలకు పిలుపునిచ్చారు. యోగాను జీవితంలో అంతర్భాగం చేసుకోవడమే కాకుండా ఇతరులనూ ఆ దిశగా ప్రోత్సహించాలని 'ఎక్స్' ద్వారా కోరారు.మోదీకి ఖతర్, ఒమన్ పాలకుల శుభాకాంక్షలువరుసగా మూడోసారి ప్రధాని బాధ్యతలు చేపట్టాక ప్రపంచవ్యాప్తంగా పలువురు నేతలు మోదీకి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఖతర్ అమీర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీ మంగళవారం మోదీతో మాట్లాడారు. ఒమన్ సుల్తాను హేతం బిన్ తారిఖ్ సైతం ప్రధాని మోదీతో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. భారత్ - ఖతర్, ఒమన్ సంబంధాలను మరింత ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు ఈ నేతలు తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. శుభాకాంక్షలు తెలిపిన ఖతర్, ఒమన్ పాలకులకు మోదీ కృతజ్ఞతలు చెప్పారు. రానున్న ఈదుల్ అధా (బక్రీద్) పండుగకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఏపీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు



విజయవాడ: జూన్ 12. (తరణం బ్యూరో)ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. కృష్ణా జిల్లా కేసరపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆయనతో ప్రమాణం చేయించారుచంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాలుగోసారి. అనంతరం మంత్రులతో గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో సభా ప్రాంగణం జై చంద్రన్న నినాదాలతో మార్మోగిపోయింది. తెదేపా నేతలు, కార్యకర్తలు తమ స్థానాల్లోనే నిలుచుని చప్పట్లతో అభినందనలు పలికారు. ప్రమాణ స్వీకారం అనంతరం ప్రధాని మోదీతో పాటు వేదికపై ఉన్న పలువురు అతిథులు చంద్రబాబుకు శుభాకాంక్షలు చెప్పారు.ఈ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ, రామ్మోహన్‌నాయుడు, చిరాగ్ పాసవాన్‌తో పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు జాతీయ నాయకులు హాజరయ్యారు. సినీ ప్రముఖులు చిరంజీవి, రజనీకాంత్ దంపతులు, రామ్‌చరణ్ తదితరులు వచ్చారు.

# రామమందిర నిర్మాణంతో అయోధ్యలో ఓట్లు వస్తాయనుకున్నారు..

## శరద్ పవార్



పుణె: జూన్ 12. (తరణం బ్యూరో)లోక్‌సభ ఎన్నికల ద్వారా ప్రజలు రాజకీయాలను ఎలా సరిదిద్దగలరో చూపించారని ఎన్సీపీ (ఎస్పీ) నాయకుడు శరద్ పవార్ అన్నారు. భాజపా అభ్యర్థిని ఓడించడం ద్వారా అయోధ్య ప్రజలు మతపరమైన రాజకీయాలను ప్రోత్సహించమని చెప్పకనే చెప్పారన్నారు.ప్రజలు రాజకీయాలను, మత విశ్వాసాలను కలిపి చూడరని ముందే ఊహించానన్నారు.బారామతిలో జరిగిన ఓ సమావేశంలో పవార్ మాట్లాడుతూ ఐదేళ్ల క్రితం ఎన్నికల్లో 300 కంటే ఎక్కువ సీట్లు సాధించిన భాజపా ఈసారి 240సీట్లతో సరిపెట్టుకుందన్నారు. "భాజపా రామమందిరాన్ని ఎన్నికల ఎజెండాగా ఉపయోగించుకోవాలని అనుకుంది. కానీ మన దేశ ప్రజలు చాలా తెలివైనవారు. ఆలయం పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారని గ్రహించారు. అందుకే కాషాయ పార్టీకి 60 సీట్లు తగ్గాయి. ఈ విషయంలో ఉత్తరప్రదేశ్ కీలక పాత్ర పోషించింది. ఇక్కడి ప్రజలు వారు అనుకున్న దానికంటే భిన్నమైన తీర్పును ఇచ్చారు. ఒక విధంగా చూస్తే భాజపా ఓటమిని ఎదుర్కోవాల్సి వచ్చింది" అని శరద్ పవార్ అన్నారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం చెక్కుచెదరకుండా ఉందని దానిని అంతం చేయడం రాజకీయాల వల్ల సాధ్యం కాదని ఆయన వ్యాఖ్యానించారు.గత 10ఏళ్లుగా అధికారంలో ఉన్నవారు వారికి నచ్చిన విధంగా మార్పులు చేర్పులు చేశారని అందువల్లే ప్రజలు వారిని తిరిగి నేలమీదకు తెచ్చారని విమర్శించారు. ఇప్పుడు మోదీ(పభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది సొంతంగా సాధించిన మెజారిటీతో కాదన్నారు. చంద్రబాబు నాయుడు (టీడీపీ), నితీష్ కుమార్ (జేడీయూ) సహాయం తీసుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఇతరుల సహాయంతో ప్రభుత్వాన్ని నడుపుతున్నప్పుడు అందరి ఆలోచనలకు అనుగుణంగా పాలన చేపట్టాలని, ఇక మోదీ సొంత నిర్ణయాలు తీసుకోవడానికి ఆస్కారం ఉండదని పవార్ పేర్కొన్నారు. అయోధ్య రామమందిరం ఉన్న ఫైజాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలో సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థి అవధేష్ ప్రసాద్ ) ఇటీవలి ఎన్నికల్లో సిట్టింగ్ భాజపా ఎంపీ లల్లూ సింగ్ పై 54,567 ఓట్ల తేడాతో విజయం సాధించారు.

# జమ్మూకశ్మీర్‌లో కలకలం సృష్టిస్తోన్న వరుస ఉగ్రఘటనలు



దిల్లీ: జూన్ 12. (తరణం బ్యూరో) జమ్మూకశ్మీర్ లో వరుస ఉగ్రఘటనలు కలకలం సృష్టిస్తున్నాయి. మూడు రోజుల వ్యవధిలో మూడుసార్లు ఉగ్రదాడులు జరిగాయి.భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్‌లలో ఒక సీఆర్‌పీఎఫ్ జవాన్ అమరులయ్యారు.ఆరుగురు సిబ్బంది గాయపడ్డారని అధికారులు వెల్లడించారు.యాత్రికులే లక్ష్యంగా జమ్మూ కశ్మీర్‌లో పర్యాటక బస్సుపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఆదివారం ఈ ఘటన జరిగింది. అది మరువకముందే మంగళవారం సాయంత్రం కథువా జిల్లాలోని హీరానగర్ సెక్టార్‌లోని ఒక ఇంటిపై దాడి జరిగింది. ఆ ఇంటి యజమాని గాయాలపాలయ్యారు. దానిపై సమాచారం అందుకున్న పోలీసులు, పారామిలిటరీ బలగాలు నిర్వహించిన ఆపరేషన్‌లో ఒక ఉగ్రవాది హతమయ్యాడు. మరొకరి కోసం డ్రోన్ల సాయంతో గాలింపు చేపట్టారు. కేంద్రమంత్రి జితేంద్రసింగ్ ఈ వివరాలు వెల్లడిస్తూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఒక సీఆర్‌పీఎఫ్ జవాన్ కూడా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. ఆ తర్వాత దోడా జిల్లాలోని భదర్వా-పఠాన్‌కోట్ రహదారి సమీపంలోని ఒక చెక్‌పోస్టుపై మంగళవారం అర్ధరాత్రి ఉగ్రదాడి జరిగింది. ఆర్మీ, పోలీసులు సంయుక్తంగా నిర్వహిస్తోన్న దానిపై పలురౌండ్లు కాల్పులు జరిగినట్లు అధికారులు తెలిపారు. దాంతో రాష్ట్రీయ రైఫిల్స్‌కు చెందిన ఐదుగురు భద్రతా సిబ్బంది, ఒక పోలీసు అధికారి గాయపడ్డారు. దాంతో రెండువర్గాల మధ్య ఎన్‌కౌంటర్ జరుగుతోంది. పూంఛ్, రాజౌరీ ప్రాంతాలతో పోలిస్తే..రియాసీలో ఉగ్ర ఘటనల తీవ్రత తక్కువ. కానీ ప్రస్తుతం అలాంటి ప్రాంతాల్లో ఉగ్రవాదులు పంజా విసురుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. ఇక హీరానగర్ సెక్టార్‌లోని ఇంటిపై కాల్పులు జరగడానికి ముందు.. ఉగ్రవాదులు పలు ఇళ్లకు వెళ్లి తాగేందుకు నీరు అడిగినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. తమ కదలికలపై గ్రామస్థులకు అనుమానం వచ్చిందని గ్రహించిన వారు ఒక ఇంటిపై దాడి చేశారు. అయితే ఘటనలో ముగ్గురు స్థానికులు మృతి చెందారని, పలువురు గాయపడ్డారంటూ వచ్చిన వార్తలను పోలీసు ఉన్నతాధికారులు ఖండించారు. ఒకవ్యక్తి గాయపడ్డారని స్పష్టం చేశారు.

# టికెట్ లేని ప్రయాణికులతో వందే భారత్ రష్..

# స్పందించిన రైల్వే శాఖ



ఇంటర్నెట్ డెస్క్: జూన్ 12. (తరణం బ్యూరో)సాధారణ రైళ్లు సామాన్య ప్రయాణికులతో నిత్యం రద్దీగా ఉంటాయి. కొందరు టికెట్ కొనుగోలు చేయకుండా ప్రయాణిస్తూ టీసీకి దొరికిపోయిన సందర్భాలు చాలానే చూశాం.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన వందేభారత్ రైలు లోనూ ఇదే పరిస్థితి నెలకొని ఉన్న వీడియో ఒకటి నెట్టింట వైరల్‌గా మారింది.అత్యాధునిక సౌకర్యాలతో రూపొందించిన ఈ రైలు.. టికెట్ కొనుగోలు చేయకుండా ప్రయాణిస్తున్న వారితో కిటకిటలాడింది. లఖ్‌నవూ నుంచి డెహ్రాడూన్ మధ్య ప్రయాణించిన వందే భారత్ రైలులో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన వీడియోను షేర్ చేసిన ఓ వ్యక్తి ప్రీమియం రైలులో ఈ పరిస్థితి తలెత్తడంపై ఆందోళన వ్యక్తంచేశారు. నెటిజన్లు స్పందిస్తూ.. దేశంలో మరికొన్ని రైళ్లను నిర్మించడం లేదా బోగీలను పెంచే ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు.ట్యాంకర్ మాఫియా నీటిని మింగేస్తుంటే ఏం చేస్తున్నారు..? వైరల్‌గా మా[illegible] వీడియోపై ఉత్తర రైల్వేశాఖ స్పందించింది. ఇది పాత వీడియో అని స్పష్టంచేసింది. "కొందరు రైతులు బలవంతంగా రైలులోకి ఎక్కినప్పుడు జరిగిన సంఘటన ఇది. పాత వీడియోను ప్రస్తుతం షేర్ చేశారు. దయచేసి ఇలాంటివి ప్రచారం చేయకండి. ప్రయాణికులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోండి" అని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా పేర్కొంది.

13.06_Thur-Tharanam 1-8.qxd 6/12/2024 8:50 PM Page 2



# టిడిపి నాయకులు బొడిచర్ల శ్రీహరి ఆధ్వర్యంలో అన్నదానం





సిద్ధవటం జూన్ 12(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 4 వ సారి ముఖ్యమంత్రిగా ఎన్నికై గన్నవరం విమానాశ్రయం సమీపంలోని కేసరపల్లి ఐటీ పార్క్ వద్ద ప్రమాణ స్వీకారోత్సవం చేసిన సందర్భంగా సిద్దవటం మండలం 1,2,3 వార్డులు గ్రామ పంచాయతీ చెందిన టిడిపి నాయకులు బొడిచర్ల శ్రీహరి ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాక్షస పాలనకు ప్రజలు ఓటు అనే ఆయుదంతో బుద్ధి చెప్పారని అన్నారు రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బొడిచర్ల శ్రీనివాసులు (కడప) బొడిచర్ల వెంకటేష్, చేపూరి బాలాంజనేయులు, సామా శ్రీనివాసులు, బొడిచర్ల శ్రీనివాసులు, మునగపాటి రఘు, పుత్తా మల్లయ్య, లీలాక్రిష్ణయ్య, చింతగింజల సుబ్రమణ్యం, పుత్తా రామచంద్రయ్య, బొడిచర్ల శివ శ్రీనివాసులు,మునగపాటి రమణ, బొడిచర్ల మల్లికార్జున, పుత్తా సుధీర్, గూండ్ల బాబు యువ నాయకులు బొడిచర్ల వెంకటేష్, అనమల నరసింహ, పుత్తా శివ, పుత్తా జయకుమార్, మునగపాటి సీత, మునగపాటి మురళి తదితరులు పాల్గొన్నారు

# సైదాపురం లో ఎన్డీఏ కూటమి సంబరాలు

### చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి..
### మండల మాజీ ఉపాధ్యక్షుడు సురేంద్ర





నెల్లూరు జూన్ 12(తరణం బ్యూరో )రాష్ట్రంలో ఎన్డీయే కూటమి కొలువు దీరడంతో అన్నీ చోట్ల సంబరాలు మిన్నంటాయి..ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణం చేసే సమయంలో సైదాపురంలో కూటమి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు.ఈ వేడుకలు సైదాపురం మండల మాజీ ఉపాధ్యక్షుడు సురేంద్ర అద్వర్యంలో జరిగాయి.ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు మల్లికార్జున్,రామసాగరం మాజీ సర్పంచి సుబ్రమణ్యం నాయుడు, బాబ్జి.చాంద్ ఖాసిం, తిరుపతి శ్రీనివాసులు,వెంకటేశ్వర్లు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ డ్రైవ్



(విశాఖపట్నం.జూన్12,తరణం ప్రతినిధి)స్థానిక డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల విశాఖపట్నం నందు జవహర్ నాలెడ్జ్ సెంటర్ మరియు మ్యాజిక్ బస్సు ఫౌండేషన్ సంయుక్తంగా మెగా జాబ్ డ్రైవ్ ను 14 జూన్ 2024న నిర్వహిస్తున్నదని ఈ సదవకాశాన్ని డిగ్రీ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్క విద్యార్థి ఉపయోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ .విజయ బాబు తెలియజేశారు.మెగా జాబ్ డ్రైవ్ నందు సుమారు 25 వివిధ రంగాలకు చెందిన కంపెనీల ప్రతినిధులు హాజరవుతున్నారని, తెలియజేశారు,ఈ సందర్భంగా జాబ్ మేళాకు సంబంధించిన బ్రోచర్ను ఆవిష్కరించారు. మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ రాజు మాట్లాడుతూ జాబ్ మేళాకు హాజరయ్యే ప్రతి ఒక్క విద్యార్థి తమ యొక్క రెస్యూమ్ ను మరియు అన్ని క్వాలిఫికేషన్ యొక్క జిరాక్స్ కాపీలను తీసుకుని రావాలని తెలియజేశారు,ఈ మెగా జాబ్ మేళా నందు పాల్గొనదలచిన విద్యార్థులు ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని కళాశాల ప్రిన్సిపల్ ప్రిన్సిపల్ తెలియజేశారు.ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా జవహర్ నాలెడ్జ్ సెంటర్ కో ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు వ్యవహరిస్తున్నారు.

# అంబరాన్ని అంటీన టిడిపి నేతల సంబరాలు

- నేటితో రాక్షస పాలన అంతం
- రామ రాజ్యంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉంటారు
- గత ఐదు ఏళ్ళుగా అభివృద్ధి సమయం
- అనేక ఇబ్బందులు పడ్డ అన్ని వర్గాల వారు
- మాజీ కల్లు గీత కార్పొరేషన్ డైరెక్టర్ కెమెరా వెంకట నరసయ్య



ఒంటిమిట్ట జూన్ 12 తరణం విలేఖరి నేటితో రాక్షస పాలన పోయి రామరాజ్యం ప్రారంభమైనదని మాజీ కల్లుగీత కార్పోరేషన్ డైరెక్టర్, ఒంటిమిట్ట మండలం సీనియర్ టిడిపి నేత, మాజీ సర్పంచ్ కొమర వెంకట నరసయ్య అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నాలుగవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న నేపథ్యంలో ఒంటిమిట్ట మండలానికి చెందిన టిడిపి నేతలు కోదండ రామాలయం వెనుక తెలుగుదేశం పార్టీ జెండా వద్ద సంబరాలు జరుపుకున్నారు. పెద్ద సంఖ్యలో బాణాసంచా పేల్చారు. కేకు కట్ చేసి ఆనందోత్సవాలు వెదజల్లు కొన్నారు. కొమర వెంకట నరసయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అన్ని వర్గాల వారు ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఉద్యోగస్తులకు సరైన సమయంలో జీతాలు అందక, పెన్షనర్లకు పెన్షన్లు అందకఇబ్బందులు పడ్డారని అన్నారు. అలాంటి పరిస్థితులలో ప్రజలు విసిగిపోయి తమ ఓటు అనే ఆయుధంతో రాక్షస పాలనను అంతమందించాలని తెలిపారు. రాయచోటి శాసనసభ్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి మంత్రి పదవి రావడం శుభ పరిణామం అన్నారు. ఆయన మంచి ఆప్తులని, శ్రేయోభిలాషులని తెలిపారు. వారం రోజులలో ఏకశిలపై వెలసిన ఒంటిమిట్ట కోదండ రాముడిని దర్శనం చేసుకోనున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిడి శ్రీనివాసులు, మామిళ్ళ శ్రీహరి, పెన్నా పేరూరు నాయకులు రఘునాథ్ రెడ్డి, కొత్తపల్లి మురళీమోహన్, చిన్న, కొత్తపల్లి దత్తాత్రేయులు, మహబూబ్ సుభాన్, డాక్టర్ శివ, బోడగల చంద్రబాబు, బిబి రమణ, మునగపాటి రమణ, అడ్వకేట్ ఆదినారాయణ రావు, నడింపల్లి మౌలాలి, చిన్న కొత్తపల్లి బీసీ నాయకుడు నంద్యాల వెంకటేశ్వర్లు, మలకాటుపల్లి శ్రీనివాసరెడ్డి, నరవాకాటు పల్లి పొట్టేటి రాజారెడ్డి, ఒంటిమిట్ట దేశం నాయకులు మామిళ్ళ రామకృష్ణయ్య, పసుపులేటి వెంకటరమణ, సయ్యద్ చాంద్ భాషా, కొత్తపల్లి వెంకటరమణ, పెద్ద ఎత్తున యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డికి మంత్రివర్గంలో చోటు శుభసూచకం.

### శుభాకాంక్షలు తెలిపిన టిడిపి సీనియర్ నేత అనంత రామచంద్ర.



మదనపల్లె జూన్ 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :రాయచోటి నియోజకవర్గం ఎమ్మెల్యే మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డికి చంద్రబాబు నాయుడు మంత్రి మండలిలో చోటు కల్పించడం శుభసూచక మని మదనపల్లి పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు అనంత రామచంద్ర (సొసైటీ) హర్షం వ్యక్తం చేశారు. బుధవారం విజయవాడలో మంత్రిగా ప్రమాణం చేసిన మండిపల్లె రాంప్రసాద్ రెడ్డిని ఉదయం ఆయన యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,వేమయ్య,వినోద్,ప్రభాకర్ తదితరులతో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ రామచంద్ర మాట్లాడుతూ రాయచోటి నియోజక వర్గంలో మండిపల్లి కుటుంబానికి మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయన్నారు. నిరంతరం ప్రజల శ్రేయస్సు కోరే ఆ కుటుంబం నుండి రాంప్రసాద్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి చేపట్టడం ప్రజల అదృష్టమన్నారు.నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధిలో ముందంజ వేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.15 ఏళ్ల తర్వాత అటు రాయచోటి నియోజకవర్గంలో రాంప్రసాద్ రెడ్డి,ఇటు మదనపల్లి నియోజకవర్గంలో మహమ్మద్ షాజహాన్ బాషా టిడిపి తరపున విజయం సాధించడం గర్వకారణమన్నారు.వారికి మరియు రాష్ట్రంలో నూతనంగా కొలువుదీరిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత మంత్రి పవన్ కళ్యాణ్,ఇతర మంత్రులకు శుభాకాంక్షలు తెలియ జేస్తున్నామన్నారు.

# పొంగూరు నారాయణ అనే నేను...

### రెండవ సారి ఆంధ్ర రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం





నెల్లూరు జూన్ 12(తరణం బ్యూరో )పొంగూరు నారాయణ అనే నేను... శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని, భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడతానని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణ శుద్ధితో నిర్వహిస్తానని, భయం కానీ, పక్షపాతం కానీ, రాగద్వేషాలు కానీ లేకుండా... రాజ్యాంగాన్ని, శాసనాలను అనుసరించి ప్రజలందరికి న్యాయం చేకూర్చుతానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను అంటూ నారాయణ రెండవ సారి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ప్రధాని మోదీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, చంద్రబాబు, పురందేశ్వరిలకు నమస్కరించి ధన్యవాదాలు తెలియజేశారు.ముందుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా రెండవ సారి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. భారీ ఏర్పాట్ల మధ్య జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ హాజరయ్యారు. ప్రత్యేక విమానంలో గన్నవరం ఎయిర్పోర్టుకు చేరుకున్న మోడీకి చంద్రబాబుతో కలిసి నారాయణ స్వాగతం పలికారు. అనంతరం మోడీ, చంద్రబాబులతో కలిసి సభాస్థలికి చేరుకున్నారు. గవర్నర్ అబ్దుల్... డాక్టర్ పొంగూరు నారాయణతో ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ సహా దేశవ్యాప్తంగా పలువురు రాజకీయ, సినీ ఇండస్ట్రీ, ప్రముఖులు హాజరయ్యారు.

# ఆనం రామనారాయణరెడ్డి అనే నేను ప్రమాణ స్వీకారం...

### రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తా..
### మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



నెల్లూరు జూన్ 12(తరణం బ్యూరో )విజయవాడ సమీపంలోని కేసరపల్లి వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, జెపి నడ్డా, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు,జస్టిస్ ఎన్.వి రమణ, తెలుగు, తమిళ సూపర్ స్టార్లు చిరంజీవి,రజనీ కాంత్, సినీ హీరో రామ్ చరణ్ తేజ, తదితర ప్రజా ప్రతినిదులు,నేతలు హాజరయ్యారు..గవర్నర్ అబ్దుల్ నజీర్...చంద్రబాబు చేత ప్రమాణం చేయించారు. చంద్రబాబు నాయుడు అనే నేను అంటూ చంద్రబాబు ప్రమాణం చేయగానే ఆ ప్రాంతమంతా చప్పట్లు, కరతాళ ధ్వనులతో మారుమోగింది. ఆ తరువాత ఆనం రామనారాయణ రెడ్డి మంత్రిగా ప్రమాణం చేశారు. మిగిలిన మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం తరువాత ప్రధాని మోదీని చంద్రబాబు,పవన్ లు ఘనంగా సత్కరించారు.ప్రమాణ స్వీకారం తరువాత అక్కడ ఆసక్తికర సన్నివేశాలు నెలకొన్నాయి.

# గ్రంథాలయానికి మైక్ బహుమతి.

## దాతలను అభినందించిన ఆర్.వసంతకుమారి.

మదనపల్లె జూన్ 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :పట్టణంలోని తిరుపతి రోడ్డులో గల. మదనపల్లి శాఖ గ్రంథాలయానికి ఉపయోగకరమైన మైకును బహుమతిగా ఇచ్చారు. బుధవారం సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.ముని గోపాలకృష్ణ సూచనల మేరకు ఆర్బీఐ సిబ్బంది పూర్ణిమ మరియు శ్రీనివాసులు గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారికి అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధికి దాతలు సహకారం మరువలేని దన్నారు.గ్రంథాలయంలో ఏవైనా సమావేశాలు, గ్రంథాలయ వారోత్సవాలు, వేసవి శిక్షణ తరగతులు నిర్వహించు కునేందుకు మైక్ అవసరం ఉండేదన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.ముని గోపాలకృష్ణ దాతలు పూర్ణిమ, శ్రీనివాసులు సహకారంతో మైకును గ్రంథాలయానికి అందజేయడం హర్షణీయమన్నారు.అనంతరం దాతలు మాట్లాడుతూ గ్రంథాలయం లో మానవుని మేధస్సుకు, నిరుద్యోగులకు ఉపయోగపడే అనేక పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు.గ్రంథాలయం ఒక దేవాలయంగా



వారు అభివర్ణించారు. భవిష్యత్తులో గ్రంథాలయ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి, విశ్రాంత ఉపాధ్యాయులు రెడ్డెప్ప మరియు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి.

## కంచర్ల శ్రీనివాసులు నాయుడు కుటుంబంచే హోమం.

మదనపల్లె జూన్ 12, ( బి. శ్రీ నివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : ప్రజా రంజక పాలన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కే సాధ్యమని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రాష్ట్ర నూతన మంత్రివర్గానికి సైనిక సంఘం మాజీ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు, టిడిపి నాయకులు కంచర్ల చింటూ శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి విజయభేరి, చంద్రబాబు నాయుడు ఏపీకి నాలుగవ సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కంచర్ల శ్రీనివాసులు నాయుడు, కంచర్ల చింటూ ఆధ్వర్యంలో నిమ్మనపల్లె సర్కిల్ వద్ద హోమం, విజయహారతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మాజీ సైనిక ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులు,టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా కంచర్ల శ్రీనివాసులు నాయుడు కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించి హోమం నిర్వహించి, విజయ హారతి ఇచ్చి ప్రజా సంక్షేమానికి పాటుపడాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా కంచర్ల శ్రీనివాసులు నాయుడు, కంచర్ల చింటూ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నిండునూరేళ్లు ఆయురారోగ్యలతో రాష్ట్రానికి ప్రజాపాలన అందించాలని కోరుకున్నారు. రాష్ట్ర ప్రజానీకం సంక్షేమాన్ని, అభివృద్ధిని కోరుతూ స్ఫూర్తిదాయకమైన విజయం అందించారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర అభివృద్ధి కోసం ఎలాంటి డిమాండ్లు లేకుండా మద్దతు ఇచ్చిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్,బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందాలని,చంద్రబాబునాయుడు నిండు





నూరేళ్లు ఆయురారోగ్యలతో వుండాలని, ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రజల మన్ననలు పొందాలని,రాష్ట్ర మంత్రి వర్గం ప్రజా శ్రేయస్సుకు పాటుపడాలని హోమం, అనంతరం నిర్వహించిన పూర్ణాహుతి సందర్భంగా వారు ఆకాంక్షించారు.

# నీట్ పరీక్ష ఫలితాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

కడప, చిన్న చౌక్, జూన్ -12-(తరణం విలేఖరి)-నీట్ పరీక్ష ఫలితాలపై సెట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలన భారత విద్యార్థి సంఘం (ఎస్ ఎఫ్ ఐ ) జిల్లా అధ్యక్షుడు ఎద్దు రాహూల్ డిమాండ్ చేశారు. 2024 విద్యాసంవత్సరంలో మెడికల్ విద్యను అభ్యసించడానికి జాతీయస్థాయిలో నిర్వహించినటువంటి నీట్ పరీక్షఫలితాలు జూన్ 4వ తేదీన విడుదలయ్యాయని, ఈ పరీక్ష ఫలితాలలో 67 మంది విద్యార్థులకి 720 కి720 మార్కులు వచ్చాయని,జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకురావడం దీనిలో ఏడుగురు విద్యార్థులు ఒకే సెంటర్లో ఉండడం అనేక అనుమానాలకు గురిచేస్తున్నదన్నారు. జూన్ 14 విడుదల కావలసిన నీట్ పరీక్షా ఫలితాలని జూన్ 4న దేశవ్యాప్తంగా ఎన్నికలు ఫలితాలు విడుదలయిన హడావుడిలో ఉంటే అదే రోజు విడుదలచేయడం అనుమానాలకు తావిస్తున్నదని, దీనిపైన ఇప్పటికే దేశవ్యాప్తంగా నీట్ రాసినటువంటి విద్యార్థులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారన్నారు. తక్షణమే నీట్ పరీక్షలను నిర్వహించినటువంటి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని, 24 లక్షల మంది మెడికల్



విద్యార్థులభవిష్యత్తు కాపాడాలని, మెడికల్ విద్యతో వ్యాపారాన్నిఆపి జాతీయస్థాయిలో నీట్ పరీక్షలు రద్దుచేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా ఉపాధ్యకులు రవి,సహాయ కార్యదర్శి దుగ్గిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, అభి పాల్గొన్నారు.

# వైసిపి అరాచక పాలన చరమగీతం

## వ్యవస్థలు చక్కబెడుతున్న ఎన్డీఏ కూటమి జనసేన పార్టీ నాయకులు అతి కారి కృష్ణ

సిద్ధవటం జూన్ 12(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి ( ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని, అభివృద్ధి పథంలో నడిపించే ఎన్డీఏ ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు ఎన్నుకున్నారని బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తరఫున నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా వచ్చిన జన సంద్రోహం వైసీపీలో వణుకు పుట్టిందని నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కృష్ణ అన్నారు విజయవాడ రహదారులు ఎటు చూసినా కూడా కూటమినేతల ఉత్సాహంతో రహదారులు కిక్కిరిసిపోయాయని ఆయన అన్నారు వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక మొట్టమొదటిగా మీరు చేసిన ఘనత ప్రజా వేదిక జెసిబి యంత్రాలతో తొలగించారని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం అమరావతి అభివృద్ధి కోసం అభివృద్ధి పనులు కొనసాగుతూ ఉన్నాయని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపే దానికి కేంద్ర ప్రభుత్వంలో అటు రాష్ట్ర ప్రభుత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిందని రాష్ట్రానికి పరిశ్రమలు, గ్రామాలు అభివృద్ధి మా ప్రభుత్వంతోనే న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు బుధవారం మర్యాదపూర్వంగా ఎన్డీఏ ప్రభుత్వ ఎమ్మెల్యే మాజీ మంత్రివర్యులు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కలిసి



ఘనంగా సత్కరించామని ఆయన అన్నారు త్వరలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో మర్యాదపూర్వకంగా కలవబోతున్నట్లు రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కృష్ణ అన్నారు

# రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం సందర్భంగా అన్నదానం



సిద్ధవటం జూన్12(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు సుదీర్ఘ రాజకీయ దురంధరుడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తరఫున బుధవారం విశేష జన సంద్రోహం మధ్య నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా మండలంలోని మాధవరం గ్రామపంచాయతీ పార్వతీపురం శీతల గంగమ్మ గుడి వద్ద కూటమినేతల సంబరాల్లో భాగంగా భారీగా కేక్ కట్ చేసి అమ్మవారికి పూజలు చేశారు వచ్చిన కూటమి నేతలకు నిరుపేద బలహీన వర్గాల కుటుంబాలకు ఆలయ ప్రాంగణంలో 1000 మందికి ఉచితంగా భోజనం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సిద్ధవటం మండల ఎన్డీఏ కూటమి నేతలు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి నేత చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమి పక్షాన ప్రమాణ స్వీకారం సందర్భంగా ఈ కార్యక్రమాలు చేశామని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు కే సాధ్యమని వైసీపీ ప్రభుత్వంలో కక్షపూర్వత కుట్ర రాజకీయాలు చేశారని ప్రజలు అందరూ గమనించి జగన్మోహన్ రెడ్డిని ఇడుపులపాయకు శాశ్వతంగా పంపించేశారని ఏడాది లోపలే అభివృద్ధి ఏమిటో రాష్ట్రంలో వైసిపి వాళ్ళు చూడాలని ఇసుక మాఫియా లిక్కర్ మాఫియా పై ఉన్న పట్టుదల రాష్ట్ర అభివృద్ధి కోసం వైసిపి వాళ్ళు పాటుపడలేదని ప్రజలు వారిని విస్మరించారని అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు

# చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి హాజరు.

## టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు.



మదనపల్లి జూన్ 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :విజయవాడ గన్నవరం దగ్గర బుధవారం కన్నుల పండుగగా జరిగిన చంద్రబాబు నాయుడు 4వ సారి ముఖ్యమంత్రిగా చేసిన ప్రమాణస్వీకార మహోత్సవానికి తంబళ్లపల్లి నియోజకవర్గం టిడిపి నాయకులు, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు హాజరయ్యారు.మాజీ పెద్ద మండ్యం మండల అధ్యక్షులు సిద్దవరం ప్రసాద్, సిద్దా భాస్కర్ నాయుడు, సూరి తదితరులతో కలసి విజయవాడ కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెట్టడంతో పాటు రాజధాని నిర్మాణం పూర్తిచేసుకుని దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి గడపకు అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలన ప్రజాభిమానాన్ని చురగుంటుందని స్పష్టం చేశారు.

# బ్రహ్మంగారి మఠంలో టీడీపీ నాయకులు సంబరాలు





బ్రహ్మంగారి మఠం, జూన్ 12(తరణం విలేఖరి) : మండల టీడీపీ నాయకులు ముడుమాల పోలిరెడ్డి, యస్ఆర్ శ్రీనివాసులు రెడ్డి, యల్లటూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవాన్ని పురస్కరించుకొని ఐదు రోడ్ల సెంటర్లో భారీ బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. జై టీడీపీ అని నినాదాలు చేస్తూ ఆనందంతో స్వీట్స్ పంపిణీ చేసుకున్నారు.

13.06_Thur-Tharanam 1-8.qxd 6/12/2024 8:50 PM Page 4



# హెూమియోపతి మందులతో .. కిడ్నీ వ్యాధులు నయం !

### డాక్టర్ షాకీర్ హుస్సేన్



కమలాపురం, జూన్ 12(తరణం విలేఖరి).హెూమియోపతి మందులతో కిడ్నీ సంబంధిత వ్యాధులు నయం చేసుకోవచ్చని కమలాపురం ప్రభుత్వ హెూమియో వైద్యులు డాక్టర్ షాకీర్ హుస్సేన్ పేర్కొన్నారు. కిడ్నీ లో ఏర్పడ్డ రాళ్ల సంబంధి త వ్యాధితో బాధపడు తున్న వ్యక్తికి హెూమి యోపతి మందులతో ఉపశమనం కలిగింది. రోగి మూత్రం ద్వారా కిడ్నీల్లో ని రాళ్లు బయటికి వచ్చినట్లు డాక్టర్ తెలిపారు. హెూమియోపతి మందులతో దీర్ఘకాల వ్యాదులతో పాటు పలు వ్యాధులు కూడా నయం చేసుకోవచ్చని డాక్టర్ షాకీర్ హుస్సేన్ తెలిపారు.

# ఏపీ సీఎంగా చంద్రబాబు, మంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రమాణం.

### కొర్రపాటి శివాస్వామి ఆధ్వర్యంలో మిన్నంటిన సంబరాలు.



మదనపల్లె జూన్ 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రిగా కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారాన్ని పురస్క రించుకొని బుధవారం మదనపల్లె పట్టణంలో సంబరాలు అంబరాన్నంటాయి. ఈనేపథ్యం లో కూటమి నేత నక్కలదిన్నెకు చెందిన కొర్రపాటి శివాస్వామి ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా నక్కలదిన్నెలో పెద్దఎత్తున టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. అలాగే భారత ప్రధాని నరేంద్ర మోదీ,రాష్ట్ర మంత్రి పవన్ కళ్యాణ్ ల కటౌట్లు, బ్యానర్లు ఏర్పాటు చేసి,పూలమాలలతో ముంచెత్తి తమ అభి మానాన్ని చాటుకున్నారు. అదేవిధంగా ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని ప్రసారం చేయించారు. ముఖ్యంగా పెద్దసంఖ్యలో కూటమి నేతలు,అభిమానులు హాజరై ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని తిలకించారు. జై పవన్ కళ్యాణ్,కాపుల ముద్దుబిడ్డ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.దీంతో స్థానికంగా పండుగ వాతావరణం నెలకొంది.పార్టీ శ్రేణులు, అభిమానులు ఆనందంలో మునిగితేలారు.ఈ సందర్భంగా కొర్రపాటి శివాస్వామి మాట్లాడుతూ కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న నేపథ్యంలో పెద్దఎత్తున సంబరాలు నిర్వహించి నట్లు చెప్పారు.దీంతో కాపుల కళ నెరవేరిందని సంతోషం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఏపీ సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు బండి ఆనంద్,కత్తి శ్రీనివాసులు, నవీన్,నరేంద్ర,అభిమానులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ను కలిసిన పండ్రా రంజిత్ కుమార్



రాజంపేట. జూన్ 12 (తరణం ప్రతినిధి ) జనసేన అధినేత పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ ను మంగళగిరి లోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ రాయలసీమ ఎన్నికల నిర్వహణ కోకన్వీనర్ పండ్రా రంజిత్ కుమార్ కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికల అనంతరం కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించడం పై పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారని, రాయలసీమలో జనసేన క్రియాశీలకంగా పని చేసిందని, కూటమి అభ్యర్థుల విజయానికి కృషిచేసిన ప్రతి జనసేన కార్యకర్తకు అండగా ఉంటామని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చినట్లు రంజిత్ కుమార్ తెలియజేశారు. కడపలో టిడిపి అభ్యర్థి మాధవిరెడ్డి విజయానికి కృషి చేసిన కార్యకర్తలను గుర్తించి వారికీ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో, నామినేటెడ్ పదవుల్లో తగిన స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు.

# చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారాన్ని పురస్కరించుకొని టిడిపి సంబరాలు.

### టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్ ఏ మస్తాన్.

మదనపల్లి జూన్ 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవాన్ని పురస్క రించుకొని బుధవారం మదనపల్లి పట్టణంలోని స్థానిక బెంగళూరు బస్టాండ్ నందు టీడీపీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు ఎస్ ఏ మస్తాన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఇందులో భాగంగా ఎస్ ఏ మస్తాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజానీకం యావత్తు అభివృద్ధిని కోరుకొని చంద్రబాబు నాయుడు కు ఆశీర్వాదాలు అందించి ఎన్డీఏ కూటమికి విజయం కట్టబెట్టారని గుర్తు చేశారు. ప్రధాని మోదీ ఆశీస్సులతో పవన్ కళ్యాణ్ సహకారం తో చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జన రంజక పాలన సాగిస్తు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రెండు కళ్ళు గా అమలు చేస్తారన్నారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం కొలువు దీరిన వేళ ముఖ్యమంత్రి కి మంత్రివర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని ఆకాంక్షించారు. అలాగే యువత, నిరుద్యోగులు, మహిళలు, కార్మికులు, ఉద్యోగులు అందరికి మంచి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్లు పులి మహాలక్ష్మి,



రాధమ్మ, దాదు, రేగడి ప్రసాద్ కుమార్ రాయల్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని జిల్లాలో లైవ్ లో వీక్షించిన ప్రజలు

నెల్లూరు జూన్ 12(తరణం బ్యూరో )ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు బుధవారం గన్నవరంలో ప్రమాణస్వీకారం చేయగా, ఈ కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా ప్రజలు లైవ్ లో వీక్షించారు. జిల్లావ్యాప్తంగా 12 ప్రదేశాల్లో ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటుచేయగా, ప్రజలు, అధికారులు విచ్చేసి వీక్షించారు. నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ప్రమాణస్వీకార కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లా కలెక్టర్ ఎం హరినారాయణన్, మున్సిపల్ కమిషనర్ వికాస్, జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, డిఆర్వో లవన్న అధికారులతో కలిసి వీక్షించారు. అలాగే నెల్లూరు నగర పరిధిలోని కోటమిట్ట షాదీమంజిల్, స్టోన్హౌస్పేటలోని బివిఎస్ హైస్కూలు, గాంధీబొమ్మ సమీపంలోని స్వతంత్ర పార్కు, నెల్లూరురూరల్ మండల పరిధిలోని కస్తూర్బ కళాక్షేత్రం, మాగుంటలేఅవుట్లోని అనిల్గార్డెన్స్లో సీఎం ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రజలు వీక్షించారు. కందుకూరులో వెంగమాంబ కల్యాణ మండపం, కావలిలో బృందావనం కల్యాణ మండపం, ఆత్మకూరులో రవితేజ కల్యాణమండపం, బుచ్చిరెడ్డిపాలెంలో ఎంఎం ఫంక్షన్హాలు, వెంకటాచలం సమీపంలోని శ్రీడ్స్ కల్యాణమండపం, ఉదయగిరిలోని టీటీడీ కల్యాణమండపాల్లో సీఎం ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రజలు, అధికారులు వీక్షించారు. నెల్లూరు కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన లైవ్ కార్యక్రమంలో నుడా







విసి బాపిరెడ్డి, డిపిఒ సుస్మిత, డిఎం అండ్ హెచ్వో పెంచలయ్య, డి ఆర్ డి ఏ, డ్వామా, హౌసింగ్, మెప్మా, ఐసిడిఎస్ పీడీలు సాంబశివారెడ్డి, వెంకట్రావు, నాగరాజు, రవీంద్ర, డిటిసి చందర్, హేనా సుజన్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటి లెజెండ్ మండిపల్లి రాముడు క్యాబినెట్ మంత్రి గా ప్రమాణ స్వీకారం

### రాయచోటి నియోజకవర్గం చరిత్ర లో ఒకే ఒక్కడు
### రాయచోటిలో అంబరాన్నంటిన టిడిపి శ్రేణుల సంబరాలు



అన్నమయ్య జూన్ 12( తరణంబ్యూరో) అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలోఎన్డీఏ కూటమిలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందిన రాయచోటి లెజెండ్ మండిపల్లి రాముడు బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలోని మంత్రిమండలిలోక్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గం ఏర్పడినప్పటినుండి ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రి పదవి సాధించిన ఒకే ఒక్కడు గా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రికార్డులకెక్కాడు.మండిపల్లి రాముడు ప్రమాణ స్వీకారం పురస్కరించుకుని రాయచోటి పట్టణంలో ముస్లిం మైనారిటీ నాయకులు 13వ వార్డ్ ఇంచార్జ్,బిస్మిల్లా డ్రైవింగ్ స్కూల్ అధినేతబ్రదర్, టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన సంబరాలు అంబరాన్నంటాయి. బాణాసంచాలు పేల్చి,భారీగా కేకులు కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు , ,మంత్రి మండిపల్లి రాముడికి శు భాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా టిడిపి కార్యాలయ ప్రాంగణంలోఎల్ఈడి ద్వారామంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని టిడిపి శ్రేణులు, ప్రజలు ప్రత్యక్షంగా వీక్షించారు.ఏది ఏమైనా రాయిచోటి నియోజకవర్గానికి మొట్టమొదటిసారిగా మంత్రి పదవి వరించింది కానీ రాయచోటి అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించి ఏ తరహాలో అభివృద్ధి చేస్తారో లేక హంగులు ఆర్భాటాల తో సరిపెడతారో వేచి చూడాల్సిందే.రాష్ట్రమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బయోడేటా...మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బీడీఎస్ పూర్తి చేశారు. హరిత రెడ్డి ని వివాహం చేసుకున్నారు. వీరికి ఒక కుమారుడు నిచ్చల్ నాగిరెడ్డి, కుమార్తె నాగ వైష్ణవి రెడ్డి ఉన్నారు. రాంప్రసాద్ రెడ్డి 2003లో కాంగ్రెస్ పార్టీ నుండి ప్రత్యక్ష రాజకీయాల్లో అడుగుపెట్టారు . ఆయన




తండ్రి మండిపల్లి నాగిరెడ్డి 1985, 89 సంవత్సరంలో రాయచోటి ఎమ్మెల్యే గా పని చేశారు. రాంప్రసాద్ రెడ్డి సోదరుడైన మండిపల్లి నారాయణరెడ్డి రెండుసార్లు 1993, 1994 లో రాయచోటి ఎమ్మెల్యేగా పనిచేశారు. రాంప్రసాద్ రెడ్డి అక్క మిన్నంరెడ్డి శ్రీలత రెడ్డి 2004లో రాయచోటి నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. రాంప్రసాద్ రెడ్డి తల్లి మండిపల్లి సుశీలమ్మ చిన్నమండెం మండలం ఎంపీపీగా పనిచేశారు. రాంప్రసాద్ రెడ్డి కుటుంబ నేపథ్యం.. దివంగత మాజీ ఎమ్మెల్యే నాగిరెడ్డి కి నలుగురు సంతానం కాగా వీరిలో ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు వీరిలో కవల పిల్లలు ఒకరు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, మరొకరు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి. రాంప్రసాద్ రెడ్డి టిడిపిలో చేరి అనతి కాలంలోనే అంచలంచెలుగా ఎదిగి ఎమ్మెల్యే టికెట్ సాధించి, ఎమ్మెల్యేగా గెలుపొంది క్యాబినెట్ మంత్రి పదవి సాధించి రాయచోటి నియోజకవర్గంలో లో చరిత్ర సృష్టించారు.



13.06_Thur-Tharanam 1-8.qxd 6/12/2024 8:50 PM Page 5



# బస్సు ప్రయాణంతో ప్రయాణికుల అవస్థలు వర్ణనాతీతం, ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలి



ఖానాపూర్ జూన్ 12(తరణం బ్యూరో ) బస్సు ప్రయాణం అంటే రోజురోజుకు భయాందోళన కలుగుతుందని ప్రయాణికులు వాపోతున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే హామీల్లో భాగంగా ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రవేశపెట్టి నానా అవస్థలకు గురి చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు మహిళకు బస్సు ప్రయాణం ఉచితంగా చేయడం హర్షనీయమైనప్పటికీ ఈ ఉచితం వల్ల పెరిగిన రద్దీతో పురుష ప్రయాణికులు నానా అవస్థలు వర్ణాతితంగా పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ మంచిర్యాల్ ఖానాపూర్ ఉట్నూర్ ఆసిఫాబాద్ లతోపాటు తెలంగాణ వ్యాప్తంగా ఇదే పరిస్థితిలో నెలకొన్నాయి ఉచిత ప్రయాణం మహిళలకు మంచిదైనప్పటికీ వారికి ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేసి ప్రయాణ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు ప్రతి బస్సులో రద్దీతో గమ్యస్థానాలకు చేరలేకపోతున్నామని బస్సులలో సీట్లు లేక నానా అవస్థలు పడవలసి వస్తుందని ఆరోపించారు పలు సందర్భాల్లో సీట్ల కోసం రద్దీ ప్రభావంలో ఒకరినొకరు దూషించుకోవడం కొట్టుకోవడం కూడా జరుగుతుందని అన్నారు పల్లె ప్రాంతాలకు బస్సులు లేవు సరైన సమయానికి రావు దీనికి తోడు మహిళలకు ఉచితం దీంతో ప్రభుత్వ ఉద్యోగులు,స్కూల్ పిల్లలు సరైనసమయంలో డ్యూటీలు చేయలేక స్కూళ్లకు వెళ్లలేక నానా ఇబ్బందులు పడుతున్నారు చిత్తశుద్ధి ఉంటే బస్సులసంఖ్య పెంచాలన్నారు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రయాణికులకు ఇబ్బందులు కలక్కుండా పురుష ప్రయాణికులకు సీట్లు లేక గంటల తరబడి నిలబడి పోవడం వల్ల అనారోగ్యాలకు గురవుతున్నారని అన్నారు ఇప్పటికైనా బస్సుల సంఖ్య పెంచి ఉచిత ప్రయాణాలకు సౌఖ్యం కలిగించాలని ఉచిత మహిళా ప్రయాణాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసిఇబ్బందులు దూరం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు స్థానిక

ఎం ఎల్ ఎ లతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజా ప్రతినిధులను ప్రజలు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు

# సూపరి పాలనలో 4వ సారి చంద్రబాబు సిఎం గా అభినందని యం, జిల్లా ఎన్టీఆర్ అధ్యక్షులు ప్రసాద్



ఖానాపూర్ జూన్ 12(తరణం బ్యూరో ) సూపరి పాలనలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా నాలుగోసారి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారంఓచేయడం అభినందనియమని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘ అధ్యక్షులు కొండజీ సాయి ప్రసాద్ అన్నారు ఈ శుభ సందర్భంగా ఖానాపూర్ పట్టణం ఎన్టీఆర్ చౌక్ లో అయన విగ్రహానికి పూలమాల వేసి స్వీట్స్ పంచి సంబరాలు జరుపుకొన్నారు తెలుగుదేశం పార్టీ. నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలుతెలిపారు ఈ కార్యక్రమం లో మంచిర్యాల జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్ జన్నారం మండలం ప్రచార కార్యదర్శి ఉప్పుల విజయ్ కుమార్ నిర్మల్జిల్లా నాయకులు .బి. కిషన్. బింగి గంగరాజు గుండంపల్లి తదితరనాయకులు పాల్గొన్నారు అపారమైన అనుభవం తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణంధ్ర గా మారుస్తారని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కొండజీ సాయి ప్రసాద్ అన్నారు

# తలసాని శంకర్ యాదవ్ దహన సంస్కారంలో పాల్గొన్న..భేరి రామచందర్ యాదవ్






శేరిలింగంపల్లి, జూన్ 12 (తరణం ప్రతినిధి):తలసాని శంకర్ యాదవ్ దహన సంస్కారంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ తన మిత్రబృందంతో పాల్గొని నివాళులర్పించారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ వాళ్ళ సొంత అన్నయ్య తలసాని శంకర్ యాదవ్ దహన సంస్కారంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, బీసీ సంఘం నాయకులు అభిమానులు పాల్గొనడం జరిగింది. ఉదయము వెస్ట్ మారేడుపల్లి నుండి అంతిమయాత్ర మొదలయింది. సికింద్రాబాద్ బన్సీలాల్ పేట్ స్మశాన వాటిక వరకు ఊరేగింపుగా సుమారుగా నాలుగు గంటలపాటు అంతిమయాత్ర జరిగింది. మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, పాడి కౌశిక్ రెడ్డి, టిఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు నాయకులు అంతిమయాత్ర ఊరేగింపులో పాల్గొన్నారు. శేరిలింగంపల్లి మాజీ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే మారబోయిన బిక్షపతి యాదవ్, మారబోయిన సదానంద్, రవి కుమార్ మాదాపూర్, ప్రభాకర్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, నక్క ఉమేష్ యాదవ్, నక్క శ్రీనివాస్ యాదవ్, మిత్రులు, అభిమానులు, చాలామంది పాల్గొన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, సికింద్రాబాద్ ఎమ్మెల్యేప పద్మారావు గౌడ్ మండలి పెద్ద శ్రీశైలం యాదవ్ చిన్న శ్రీశైలం యాదవ్, పెద్దలు, అభిమానులు, యాదవ సమాజము బీసీ సమాజం బంధుమిత్రులు కాలినడకన ఊరేగింపులో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. రాధాకృష్ణ, నవీన్ యాదవ తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర యాదవ్ మహాసభ నాయకులు దహన సంస్కారం పాల్గొని అందరూ శ్రద్ధాంజలి ఘటించారు. శంకర్ యాదవ్ ముందా మార్కెట్ చైర్మన్ గా అనేక సేవలు చేయడం జరిగింది. మొంద మార్కెట్ కూరగాయల హమాలీ సంఘం సంక్షేమ సంఘానికి, సంఘ సభ్యులకు ఎన్నో సేవలు చేసినందుకు వాళ్ళందరూ మొండా మార్కెట్లో ఊరేగింపుగా అంతిమయాత్రలో పాల్గొనడం జరిగింది. శంకర్ యాదవ్ చేసిన సేవలు అమోఘం తలసాని శ్రీనివాస్ యాదవ్ కి అన్నగా ఉండడమే కాకుండా ఎవ్వరు పిలిచినా యాదవ సమాజానికి బీసీ సమాజానికి అన్నా అంటే నేనున్నా అని ప్రతి ఒక్కరికి మర్యాదగా ప్రవర్తిస్తూ అన్ని సేవా కార్యక్రమంలో పాల్గొనడం ప్రత్యేక విశేషము.

# జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ ని కలిసి అభివృద్ధి పనుల పై సమీక్ష

## శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్

### వి.జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి, జూన్ 12 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్క ప్రణాళికతో ముందుకు వెళ్తుందని, నిధుల మంజూరుకై సీఎం రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, రానున్న బక్రీద్ సందర్భంగా ప్రార్థనలకు సంబంధించిన పనులపై శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ ని కలిసి సమీక్ష సమావేశం నిర్వహించరు. అనంతరం మంజీర పైప్ లైన్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని వినతిపత్రాన్ని అందించారు.అనంతరం నియోజకవర్గ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించాలని కోరారు.

# బడిబాటను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్.. తుమ్మల పాండురంగారెడ్డి

పఠాన్ చేరు, జూన్ 12 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయు లచే నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కృష్ణ, మంజుల ప్రమోద్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, మహదేవ్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు కొల్లూరు





యాదగిరి, చంద్ర శేఖర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ,అమీన్ పూర్ రెండవ వార్డులో ఫిక్స్ యన్ స్టూడియో ను ప్రారంభించినయూత్ నాయకుడు..తుమ్మల రుషువంత్ రెడ్డి





పఠాన్ చేరు, జూన్ 12 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో గల 2వ వార్డ్ మసీద్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పిక్సియన్ ఫోటో స్టూడియోస్ ను బిఆర్ఎస్ యువ నాయకులు తుమ్మల రుష్వంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ రాజరిర్షా

ఖానాపూర్ జూన్ 12(తరణం బ్యూరో ) ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మాణమవుతుందని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ రాజరీర్షా అన్నారు. బుధవారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ 2 ఎస్సి కాలనీ గల పాఠశాలలో ప్రో. జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించి, వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుందన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్యా బోధనను అందిస్తున్నమన్నారు. విద్య వ్యవస్థను మెరుగుపరచడానికి సీఎం రేవంత్ రెడ్డి స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీని త్వరలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల




అభివృద్ధికి కట్టుబడి పని చేస్తుందన్నారు. పాఠశాలలో నీటి, మరుగుదొడ్ల, ప్రహరీ గోడ, అదనపు గదుల నిర్మాణ పనులను ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని పేర్కొన్నారు. ప్రవేట్ పాఠశాలలో వేలకు వేలు డబ్బులు పెట్టి తల్లి తండ్రులు మోసపోవద్దన్నారు. సర్కారు బడుల్లో చదువుకోవాలన్నారు. పిల్లలు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు అన్ని ప్రభుత్వ పాఠశాలలతో పాటు కార్యాలయాలను పర్యవేక్షణ చేస్తూ ఉండాలని సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులకు జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలసి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, దుస్తులను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నగేష్ ను కలిసి సన్మానించిన ఖానాపూర్ బిజెపి నాయకులు



ఖానాపూర్ జూన్ 12(తరణం బ్యూరో ) అదిలాబాద్ పార్లమెంటు స్థానానికి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన బిజెపి ఎంపీ గ్రేడ్ నగేష్ ను ఖానాపూర్ నియోజకవర్గ బిజెపి నాయకులు మన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు పార్లమెంట్ ఎన్నికల్లో ఖానాపూర్ అసెంబ్లీ నాయకులు పనితీరు భేష్అని ఎంపీ నగేష్అన్నారు దిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేసిన ఖానాపూర్ అసెంబ్లీ బీజేపీ శ్రేణులు .బుదవారం ఆదిలాబాద్ లోని ఎంపీ నివాసంలో ఖానాపూర్ అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్ నేతృత్వంలో ఖానాపూర్ అసెంబ్లీ నాయకులు ఆకుల శ్రీనివాస్,తోకలా బుచ్చన్న, ధాదె మల్లయ్య,,ఇనుముల స్వామీ,పిట్టల భూమన్న,పుప్పాల ఉపేందర్,తగిల పెల్లి జీవన్ లు కలిశారు అభివృద్ధి ద్యే యంగా పనిచేస్తామని ఎంపీ తెలిపినట్లు నాయకులు

# విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యం లో జిహాదీ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం

ఖానాపూర్ జూన్ 12(తరణం బ్యూరో ) జూన్ 9న, ఇస్లామిక్ జిహాదీ పాకిస్థాన్ మద్దతుగల ఉగ్రవాదులు మాతా వైష్ణో దేవి కత్రా నుండి శివ్ ఖోడీకి వెళుతుండగా జమ్మూ కాశ్మీర్లో మతపరమైన తీర్థయాత్రకు వెళుతున్న హిందూ యాత్రికులపై మెరుపుదాడి చేసి, శివఖోడి సమీపంలో బస్సుపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి, బస్సుతో సహా 10 మంది యాత్రికులను చంపారు. దీంతో దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోందిఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ తెలంగాణ చౌక్ లో హిందూ యాత్రికుల హత్యకు వ్యతిరేకంగాబుధవారం భజరంగ్ దళ్ - తీవ్రవాద దాడిలో మరణించిన హిందూ యాత్రికులకు నివాళులు అర్పిస్తూ- పాకిస్తాన్ ఇస్లామిక్ జిహాదీ ఉగ్రవాదం దిష్టిబొమ్మను దహనం చేశారు ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ నిర్మల్ జిల్లా సంయోజక్ కాశవేణి ప్రణయ్ కుమార్ ప్రఖండ సప్తయిక్ మిలన్ మొకిరాల శ్రీను ప్రఖండ గోరక్ష ప్రముఖ్ రాజశేఖర్ సంజయ్ లోకేష్ దుర్గ ప్రసాద్ చింటూ వినోద్ చోటు బజరంగ్ దళ్ కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు



# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగవాన్





నిర్మల్ జూన్ 12(తరణం బ్యూరో ) ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అన్నీ వసతులు కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం ఖానాపూర్ మండలం మస్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ కు విద్యార్థులు, ఉపాధ్యాయులు పూల బొకే ను అందించి, బ్యాండు మేళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్య బోధన, ఉచితంగా ఏకరూప దుస్తులు, పాఠ్య, నోట్ పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఉపకార వేతనాల వంటి ఎన్నో ప్రభుత్వం ప్రోత్సహకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో త్రాగునీరు, మరుగు దొడ్లు, విద్యుత్, వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. గత పదవ తరగతి ఫలితాల్లో 9.8 జిపిఏతో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన నలుగురు విద్యార్థులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలుపుతూ, దీనిని ఆదర్శంగా తీసుకొని మిగతా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఐఐఐటి, ఐఐటి, జేఈఈ, నీట్ వంటి పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలని సూచించారు. పాఠశాలలలో వంద శాతం హాజరు నమోదయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులను అందజేశారు. బడిబాట కార్యక్రమ పోస్టర్ ను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. అంతకుముందు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన మరుగు దొడ్లు, త్రాగు నీరు, విద్యుత్ మరమ్మత్తు పనులను కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేసారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్ రెడ్డి ఈనెల పదవీ విరమణ పొందనున్న నేపథ్యంలో ఆయనను కలెక్టర్ సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేజీబీవీ పాఠశాలలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, త్రాగునీటిని అందించాలని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో డీఈవో రవీందర్ రెడ్డి, తహసిల్దార్ శివరాజ్, ఎంపీడీవో సునీత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు హసీనా, ఎంపీపీ అబ్దుల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## పాల్గొన్న..ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, సాయన్న



శేరిలింగంపల్లి, జూన్ 12 (తరణం ప్రతినిధి):మహమ్మదా బాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1982-83లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు కంచన్ పల్లి గేట్ దగ్గర ప్రైవేటు పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. విద్యా బుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలు తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, కిష్టప్ప, సాయన్న, పూర్వ విద్యార్థులు భగవంత్ రెడ్డి, సదానంద రెడ్డి, ఎస్.కిష్టయ్య, పి. వెంకటయ్య, కె.వెంకట్ రెడ్డి, సివెంకటయ్య, వీరన్న, పాపయ్య, సి.నర్సింలు, కె.అంజిలయ్య, ఈ కృష్ణయ్య, జి.అంజిలయ్య, డి వీరన్న, కె.జగదీశ్వర్, పి.వేణుగోపాల్, ఎమ్.గోవర్ధన్ రెడ్డి, ఎండి ఖాజా, సి.చెన్నారెడ్డి, ఎస్.చంద్రయ్య, రాజేందర్ రెడ్డి, ఏ.సాయన్న, సత్యనారాయణ రెడ్డి, ఏ.స్వర్ణలత,జె.శోభారాణి, జె.జయప్రద, వి.అన్నపూర్ణ, ఎమ్.మనెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రాజారామ్ యాదవ్ ఆధ్వర్యంలో 15న ఇందిరా పార్క్ వద్ద బీసీ మహా ధర్నా

## హెచ్ సియు బీసీ విద్యార్థుల యూనియన్ మద్దతు తెలుపుతూ..పోస్టర్ విడుదల



శేరిలింగంపల్లి, జూన్ 12 (తరణం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి లోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ బీసీ స్టూడెంట్స్ యూనియన్ కార్యాలయం వద్ద వాల్ పోస్టర్స్ ధర్నా కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ముఖ్యంగా సెంట్రల్ బిసి ఆర్గనైజేషన్ స్టూడెంట్స్ నాయకులు కిరణ్ కుమార్ మొదటగా మాట్లాడుతూ..రాజారామ్ యాదవ్ ధర్నాకు పూర్తి మద్దతు తెలుపుతూ, అదే రకంగా బీసీ కులగణన జరగాలని లోకల్ బాడీస్ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోరారు. బీసీ ముఖ్య నాయకుడు ముదిరాజ్ మహాసభ స్టూడెంట్స్ అధ్యక్షుడు శివకుమార్ స్టూడెంట్స్ తో పాటు శేరిలింగంపల్లి ప్రాంతంలో నివసించే బీసీలందరూ పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీల రిజర్వేషన్ తో పాటు అధికారంలో మన భాగస్వామ్యం ఉండాలని జనగణన చేయాలని కోరారు. బీసీ ఐక్యవేదిక స్టూడెంట్స్ అధ్యక్షుడు జేఏసీ చైర్మన్ శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో వాగ్దానం చేసిన విధంగా కులగణన తోపాటు మేమెంతో మాకు అంత దామాషా పద్ధతిన రిజర్వేషన్స్ 42 శాతం కల్పించాలని బీసీ లందరూ, విద్యార్థులు ఈ ప్రాంతీయ బిసి నాయకులు, బీసీ ఉద్యోగులు ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని శ్రీ రామ్ యాదవ్ కోరారు. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ తమ సందేశంలో ఉద్యమకారుడు కాంటెస్ట్ ఎమ్మెల్యే రాజారాం యాదవ్ ధర్నాకు పూర్తి మద్దతు తెలుపుతూ అదేవిధంగా సెంట్రల్ యూనివర్సిటీ కాకుండా అన్ని యూనివర్సిటీ ల విద్యార్థులు ఉద్యోగులు హైదరాబాద్ నుండి ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్టూడెంట్స్ యూనియన్ కార్యదర్శి రవి మాట్లాడుతూ..రాజారాం యాదవ్ చేసే ఈ ధర్నాకు పూర్తి మద్దతు తెలుపుతూ హెచ్ సియు నుండి మేము అందరు పాల్గొని విజయవంతం చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు ఉమ్మడి రెండు తెలుగు రాష్ట్రాల చైర్మన్ బేరి రామచందర్ యాదవ్ సందేశమిస్తూ రాజారామ్ యాదవ్ చేపట్టిన ఈ ధర్నాకు తెలంగాణ రాష్ట్రంలోనీ అన్ని జిల్లాల నుంచి బీసీ నాయకులు తరలివచ్చి తమ పూర్తి మద్దతు తెలుపుతూ మహాధర్నాన్ని విజయవంతం చేయాలి, అదేవిధంగా స్టూడెంట్స్ అందరూ పాల్గొనాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుండి స్టూడెంట్స్ బీసీ సంఘం, బీసీ స్టూడెంట్స్, బిసి ఉద్యోగులు బీసీ ఫ్యాకల్టీ, మద్దతుదారులు అభిమానులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సోదరులు, అభిమానులు, కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని బేరి రామచందర్ పిలుపునిచ్చారు.

హెచ్ సి యు స్టూడెంట్స్ విద్యార్థిలే కాకుండా ఉద్యోగస్తులు పూర్తి మద్దతు తెలపడం విశేషం ఒక్కొక్కరు బీసీ స్టూడెంట్ నాయకులు విద్యార్థులు ఉద్యోగస్తులు, బీసీ ఫ్యాకల్టీ అందరు పాల్గొంటూ విజయవంతం చేయాలని, బీసీ ఉద్యోగులు బీసీ సంక్షేమ సంఘం సభ్యులు అభిమానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ ఉచిత అడ్మిషన్లకు లక్కీ డ్రా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్



నిర్మల్ జూన్ 12(తరణం బ్యూరో ) ప్రభుత్వం అందించు ప్రోత్సహకాలను అర్హులైన వాళ్ళు సద్వినియోగం చేసుకోవాలని నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ లలో ఉచిత ప్రవేశాలకు సంబంధించిన లక్కీ డ్రాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లక్కీ డ్రా లో ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ లక్కీ డ్రా లో భాగంగా జిల్లాలో ప్రైవేటు పాఠశాలల్లో 1 వ తరగతి లో 49 ఉచిత ప్రవేశాలకై బాలికలు 16 బాలురు 33 మంది విద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేశారు. ఐదవ తరగతిలో ప్రవేశాలకై 52 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారి రాజేశ్వర్ గౌడ్, ఏఎస్ఓ లత, సూపరిండెంట్ శ్రీదేవి, విద్యార్థుల తల్లిదండ్రులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ సీఎం చంద్రబాబు ముఖ్య కార్యదర్శిగా ముద్దాడ రవిచంద్ర

అమరావతి: జూన్ 12. (తరణం బ్యూరో)ఏపీ సీఎం ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి ముద్దాడ రవిచంద్ర నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.తక్షణం బాధ్యతలు తీసుకోవాలని రవిచంద్రను ప్రభుత్వం ఆదేశించింది.



# పశు మాంసం విక్రయశాలను పరిశీలించిన ఎస్ ఐ లింబాద్రి కమిషనర్ మనోహర్

ఖానాపూర్ జూన్ 12(తరణం బ్యూరో ) ఎస్ ఐ లింబాద్రి ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ మనోహర్ మాంసం విక్రయశాలలను పరిశీలించినారు. పలు సలహాలు సూచనలు చేశారు రాబోవు బక్రీద్ పండగను పురస్కరించుకొని ముస్లిం ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో బక్రీద్ పండగ ను జరుపుకోవాలని అన్నారు ఎవరైనా చట్ట వ్యతిరేక పనులు చేసినట్లయితే చర్య తీసుకుంటామని ఎస్ ఐ లింబాద్రి ప్రకటనలో హెచ్చరించారు

# సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్






నిర్మల్ జూన్ 12(తరణం బ్యూరో ) సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.వర్షాకాలపు అంటు వ్యాధులు వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం సాయంత్రం పంచాయితీరాజ్, వైద్య శాఖల అధికారులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్లు, ముఖ్య కూడళ్లు, డ్రైనేజి లలో వర్షపు నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డెంగ్యూ, మలేరియా, అతిసార, అమీబియాసిస్ వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా గ్రామాల్లో పరిసరాల శుభ్రతను పాటించాలన్నారు. క్లోరినేషన్ చేపట్టిన తర్వాతే ప్రజలకు మంచినీటిని, పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పారిశుధ్య సిబ్బంది తడి, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించాలని, వారానికి రెండు రోజులు డ్రై డే పాటించాలని ఆదేశించారు. ఆశా, ఏఎన్ఎం, పంచాయితీ కార్యదర్శులు, అంగన్వాడి, పారిశుధ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పిస్తూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 12 నుండి 19 వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ ను నిర్వహించాలని ఆదేశించారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలో వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు వసూలు చేసిన ఇంటిపన్ను, పెండింగ్ పనులను మండలాల వారీగా అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో చేపడుతున్న మిషన్ భగీరథ సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మండలాల వారిగా పూర్తయిన సర్వే వివరాలు సమీక్షించారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయితీ అధికారి శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో గోవింద్, జిల్లా వైద్యాధికారి డా. ధన్ రాజ్, డీఆర్డీవో విజయలక్ష్మి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న ప్రతివిద్యార్థికి విద్యార్థి కిట్టు పంపిణి

**-పాఠశాలవద్దకే విద్యార్థికి కిట్టు.**
**-డి ఇ ఒ ఎం.అనురాధ.**





కడప, చిన్న చౌక్, జూన్ -12-(తరణం విలేఖరి)- ప్రభుత్వ పాఠశాలలలో చదివే ప్రతివిద్యార్థికి విద్యార్థికిట్టు అందించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారిని ఎం.అనురాధ పేర్కొన్నారు. బుధవారం కడపనగరంలోని కడప మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంనుండి విద్యార్థికిట్టు పంపిణీ కార్యక్రమాన్ని కడప మండల విద్యాశాఖ అధికారులు పాలెం నారాయణ, షేక్ ఇర్షాద్ అహ్మద్ ల ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల ప్రారంభంనుండి విద్యార్థికిట్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిపాఠశాలకు చేర్పించేవిధంగా జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు అందరూ సరైన ప్రణాళిక రూపొందించుకొని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.మండల విద్యాశాఖ అధికారులు మండల వనరుల కేంద్ర సిబ్బందితో ప్రణాళికాయుతంగా పాఠశాలవద్దకే కిట్లను పంపించి ప్రతివిద్యార్థికి కిట్టులోని అన్నివస్తువులు వచ్చేవిధంగా చూడాలని ఆదేశించారు.ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా చూడాలని ఆదేశించారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే సంబంధితశాఖ(సి ఎం ఒ) సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.సి ఆర్ ఎం టి లు తమ పరిధిలోని ప్రతిపాఠశాలకు, ప్రతివిద్యార్థికి విద్యార్థికిట్టు అందేవిధంగా చూసుకోవాలని ఆదేశించారు.ఇందుకు సంబంధించి ఏదైనా టెక్నికల్ విషయాలు ఉన్నట్లయితే మండల కంప్యూటర్ ఆపరేటర్లు, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లు, అకౌంటెంట్లు వెనువెంటనే ఆన్లైన్ చేసి జిల్లాను రాష్ట్రంలో ప్రథమస్థానంలో ఉంచేందుకు కృషిచేయాలని సూచించారు.సమగ్ర శిక్ష సెక్టోరీ అధికారులు వీటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రతిమండలంలోని ప్రతిపాఠశాలను ప్రతిరోజు ఒకటి తనిఖీ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కడప మండలం సి ఆర్ ఎం టి లు, ఎం ఐ ఎస్ లు, కంప్యూటర్ ఆపరేటర్ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# క్రైస్తవ పితామహులు ఫాదర్ కంబ్లిష్.

**-మరియాపురం నిర్మాణ వ్యవస్థాపకులు,**
**-వివిధ విద్యా వసతి గృహాల ఉపాధి సంస్థల నిర్మాత.**
**-పేదలకు కూడు గూడు గుడ్డ వైద్యాన్ని అందించిన కరుణామూర్తి, -క్రైస్తవుల కిరీటం ఫాదర్ కంబ్లిష్.**



కడప జూన్ 12 (తరణం ప్రతినిధి) కడప జిల్లాలో కతోలిక క్రైస్తవ బీజాలు నాటి అవి విస్తారంగా ఫలించుటకు అహర్నిశలు కృషిచేసిన మరియాపురం వ్యవస్థాపకులు స్వర్గీయ ఫాదర్ కంబ్లిష్ ను, జిల్లాలోని కతోలిక విశ్వాసుల గుండెలలో కొలువై ఉన్నారని, శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు మదగలం ప్రసాద్ అన్నారు.బుధవారం ఫాదర్ కంబ్లిష్ 55 వ, వర్ధంతిని పురస్కరించుకొని మరియాపురం లోని ఆయన ఘాట్ నందు సొసైటీ సభ్యులతో కలిసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఫాదర్ కంబ్లిష్ అత్యంత దూరదృష్టి కలిగి 90 సంవత్సరాలకు పూర్వమే నేటి ప్రస్తుత అవసరతలను గుర్తించి కావలసినంత స్థలాన్ని ఆయన ఆ రోజుల్లోనే సేకరించారని ఆయన అన్నారు.కంపలు ముళ్ళ పొదలతో నిండిన ఒక నిర్జన ప్రదేశనికి మరియాపురం అని నామకరణం చేసి అంచలంచల అభివృద్ధికి కారకుడయ్యాడని ఆయన కొనియాడారు.లండన్ దేశంలో పుట్టి పెరిగిన ఆయన, దేశం కానీ దేశంలో భాష కానీ భాషను నేర్చుకొని కరువు ప్రాంతమైన రాయలసీమ ముఖ్యంగా కడప జిల్లాలో పేదలను ఆదరించి వారికి కూడు గూడు విద్య వైద్యం ఉపాధి మొదలైనవి అందించి పేదల కుటుంబాలలో తండ్రి బాధ్యతను తీసుకున్నారని ఆయన తెలిపారు.ప్రస్తుత రోజులలో కంబ్లిష్ వారిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ఒక లక్ష్యంతో అభివృద్ధి ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేస్తూ ప్రజల ఆదరభిమానాలను పొందుకోవాలని ఆయన ఆ విధంగా చేశారు కనుకనే ఆయన మరణించి ఐదు పదులు దాటినను ఆయన ప్రజల మనసులలో చిరస్మరణీయంగా నిలిచిపోయారని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి అయ్యూరి అబ్రహం, ఉపదేశి గ్రగోరి, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# క్యాబినెట్ మంత్రిగా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లి జూన్ 12 తరణం విలేఖరిలక్కిరెడ్డిపల్లి మూడు రోడ్ల కూడలి నందు మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి అన్న క్యాబినెట్ మంత్రి గా ఆమోదం అయిన సందర్భంగా బాణా సంచాలు కాల్చడం జరిగినది ఈసందర్భంగా తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు డాక్టర్ షఫీ నాయక్ ఆదిమూలం రెడ్డి శేఖర్ గణేష్ రామచంద్ర వల్లూరు పెద్ద రెడ్డెప్ప రెడ్డి వసంతు కృష్ణమోహన్ రెడ్డి (కిట్టు)వేమిరెడ్డి మురళీ మోహన్ రెడ్డి కావాలి రమణ (బుజ్జి) ఓబులేష్ ఆదిరెడ్డి శివరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ రాఘవేంద్ర బుక్ ట్రేడర్స్ నూతన షాప్ ప్రారంభం



లక్కిరెడ్డిపల్లి జూన్ 12 తరణం విలేఖరి లక్కిరెడ్డిపల్లి మండలంలో వేంపల్లి రోడ్డు లో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి గుడి ఎదురుగా శ్రీ రాఘవేంద్ర బుక్ ట్రేడర్స్ వారి నూతన షాపు ఘనంగా ప్రారంభించబడింది. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, అన్ని రకాల ఆఫీసులకు కావలసిన పుస్తకాలు, గైడ్లు, స్టడీ మెటీరియల్, స్టేషనరీ వస్తువులు సరసమైన ధరలకు లభిస్తాయని షాపు యజమాని కె. వెంకటేశ్వర్లు తెలియజేశారు. కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కడియాల వెంకట సూర్యప్రసాద్ షాపును ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ టు జెడ్ విశ్వనాధ్, డాక్టర్ షఫీ నాయక్, కావలి అంజి, రెడ్డి శేఖర్, భాస్కర్, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఎపి రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల ప్రమాణ స్వీకారం వీక్షించడానికి ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు.

**ఎంపిడిఓ భాను ప్రసాద్.**





మదనపల్లి జూన్ 12, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో నూతనంగా ఎన్నిక కాబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రివర్గ సహచరులతో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా, మదనపల్లి మండల పరిషత్ సమావేశ భవనంలో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం వీక్షించడానికి ప్రత్యేకంగా ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపిడిఓ భాను ప్రసాద్ తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటలకు ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది, ఏపీఎం వెలుగు, స్వయం సహాయక గ్రూప్ సభ్యులు కార్యక్రమాన్ని వీక్షించడమైనదన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు స్వీట్లు పంపిణీ

## సర్పంచ్ జంబు సూర్యనారాయణ



రాజంపేట/ నందలూరు.జూన్ 12(తరణం ప్రతినిధి) రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు స్వీట్లు పంపిణీ చేశారు. బుధవారం ఉదయం 11 గంటల 27 నిమిషాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగోసారి నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసే తరుణంలో స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. మండలంలోని సచివాలయ సిబ్బంది ఉద్యోగులు రెవిన్యూ సిబ్బంది అధికారులు ఈ ఓ ఆర్ డి, తాసిల్దార్, ఆర్ ఐ, విఆర్ఓ లకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగిందని జంబు సూర్యనారాయణ తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాగేంద్ర తెలుగుదేశం పార్టీ నాయకులు దండు నాగేశ్వరరావు తుమ్మది శివకుమార్. మట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక రీచ్ లలో అవి నీతికి పాల్పడిన ఏపీఎండీసీ అధికారులపై చర్యలు తీసుకోవాలి

## సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్హౌ ప్రభుత్వానికి విజ్ఞప్తి



అన్నమయ్య జూన్ 12( తరణం బ్యూరో)గత ప్రభుత్వంలో ఇసుక రీచ్ లలో అధికారులు చేసిన అవినీతి పైన విచారణ జరపాలని, సిఐటియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్హౌ నూతన ప్రభుత్వానికిహౌ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన,మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఏపీఎండీసీ సంస్థ ద్వారా ఇసుక అమ్మకాలు చేపట్టడం జరిగినది, అయితే ఇదే వరంగా భావించిన ఏపీఎండీసీ అధికారులు కొంత మంది ప్రైవేట్ కాంట్రాక్టర్ తో కుమ్మక్కు అయి వీరికి కేటాయించిన దగ్గర ఇసుక తవ్వకాలు జరుపకుండా వేరే ప్రాతంలో ఇసుక తవ్వకాలు జరిపారు ఇందుకు ఆ అధికారులకు కాంట్రాక్టర్ భారీగా ముడుపులు ఇచ్చారని ఆరోపణలు రావడంతో అధికారులు తనిఖీ చేసి ఏపీఎండీసీ అధికారుల పై కేసులు కూడా పెట్టడం జరిగినది,అయితే వారి పైన ఏపీఎండీసీ యజమాన్యం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంహౌఆశ్చర్యంహౌవేస్తుందన్నారు. 28 వేల క్యూబిక్ మీటర్లుహౌఅక్రమ రవాణా, జరిగిందని,వారి పైన కేసులు ఉన్నా కూడా వారిని, హెడ్ ఆఫీస్ లో, గత నెల రిటైర్మెంట్ చేసి, వారికి రావలసిన డబ్బును వారికి ఇచ్చి పంపించారు. ఇందులో ఎవరి ప్రమేయం ఉందో విచారించి సంస్థకు ప్రభుత్వానికి నష్టం కల్పించిన అధికారులనుహౌశిక్షించాలన్నారు. ఈ విషయంపై, ఆ అధికారిపై రిటైర్మెంట్కు ముందే, ఎండి గారికి, సిఐటియు ఫిర్యాదు చేసిందని, గుర్తు చేశారు. రిటైర్మెంట్ అయి వెళ్లిన అధికారులను సైతం శిక్షించాలని ఆయన నూతన ప్రభుత్వాన్ని కోరారు.అలాగే ఇసుక రీచ్ లలో ఏపీఎండీసీ యాజమాన్యం వారు సీసీ కెమెరాలు పెట్టకుండా నే, వే బ్రిడ్జి లు ఏర్పాటు చెయ్యకుండానే, చేసినట్టు చూపించి కోట్లరూపాయలు ఏపీఎండీసీ సొమ్ముని కాజేసిన అప్పటి యండిహౌమధుసూదన్ రెడ్డి పై విచారణ జరిపి చట్ట ప్రకారం శిక్షించాలని ఆయన తెలిపారు ఇసుక రీచ్ ల కోసం, దాదాపు 42 కోట్లు సీసీహౌకెమెరాల కుంభకోణం, జరిగినట్లు, ఆరోపణలు, రావడంతో ఎనిమిది నెలలకే ఎండిని, ఫైబర్ నెట్ కి బదిలీ చేశారన్నారు. ఈ విషయంపై, గతంలోనే, సిఐటియు ఆందోళన చేసిందని, చర్యలు మాత్రం తీసుకోలేదు అన్నారు. నూతన ప్రభుత్వం అయినా, విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకొని, ఆర్ఆర్ యాక్ట్ ప్రకారం,హౌఏపీఎండిసి నిధులు రికవరీ చేయాలనుకోరారు. అదేవిధంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత, నిధుల విడుదల పైన,హౌకాంట్రాక్టుల పైన, కోడు ఉల్లంఘించి,హౌకాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చిన, అగ్రిమెంట్లపైహౌవిచారణ జరపాలన్నారు. దీనికి సంబంధించి,హౌలావాదేవీలు,మంగంపేట బ్రాంచ్ లోను, సీసీ కెమెరాల,హౌఫుటేజిని భద్రపరచాలని, దీన్ని డిలీట్ చేస్తే సిపిఓ బాధ్యత వహించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో,హౌసిఐటియు ఉపాధ్యక్షులు,ఎం సుబ్బరామయ్య, కోశాధికారి, కే హరి నారాయణ, పాల్గొన్నారు.

# కొలువుదీరిన చంద్రబాబు టీమ్.. 17 మంది కొత్త వారే



అమరావతి: జూన్ 12. (తరణం బ్యూరో)ఆంధ్రప్రదేశ్లో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. తెదేపా అధినేత చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.ఆయనతో పాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంత్రులుగా ప్రమాణం చేశారు. చంద్రబాబుతో పాటు మరో 24 మంది చేత గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేయించారు. ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, సినీ ప్రముఖులు చిరంజీవి, రజనీకాంత్ దంపతులు, రామ్చరణ్ తదితరులు హాజరయ్యారు.17 మంది కొత్త వారికి చోటుమంత్రివర్గ కూర్పులో భాగంగా జనసేన నుంచి ముగ్గురు, భాజపా నుంచి ఒకరిని మంత్రివర్గంలోకి తీసుకున్నారు. సీనియర్లకు, యువతకు మధ్య సమతూకం పాటిస్తూ మంత్రివర్గాన్ని రూపొందించారు. ఇందులో 17 మంది కొత్తవారే కావడం గమనార్హం. ముగ్గురు మహిళలకు చోటు లభించింది. బీసీలు ఎనిమిది మంది, ఎస్సీలు ఇద్దరు, ఎస్టీ ఒకరు, ముస్లిం మైనారిటీల నుంచి ఒకరికి, వైశ్యుల నుంచి ఒకరికి అవకాశం దక్కింది. నలుగురు కాపులు, నలుగురు కమ్మ, ముగ్గురు రెడ్లకు అవకాశమిచ్చారు. తెదేపా నుంచి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంత్రివర్గంలో చేరారు. జనసేన నుంచి పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నారు. భాజపా నుంచి సత్యకుమార్ యాదవ్కు అవకాశం దక్కింది.ప్రమాణ స్వీకారం చేసింది వీరే.. 1. పవన్ కల్యాణ్ (జనసేన)2. నారా లోకేశ్ (తెదేపా)3. అచ్చెన్నాయుడు (తెదేపా)4. కొల్లు రవీంద్ర (తెదేపా)5. నాదెండ్ల మనోహర్ (జనసేన)6. పి. నారాయణ (తెదేపా)7. వంగలపూడి అనిత (తెదేపా)8. సత్యకుమార్ యాదవ్ (భాజపా)9. నిమ్మల రామానాయుడు (తెదేపా)10. ఎన్.ఎమ్.డి ఫరూక్ (తెదేపా)11. ఆనం రామనారాయణరెడ్డి (తెదేపా)12. పయ్యావుల కేశవ్ (తెదేపా)13. అనగాని సత్యప్రసాద్ (తెదేపా)14. కొలుసు పార్థసారథి (తెదేపా)15. డోలా బాలవీరాంజనేయస్వామి (తెదేపా)16. గొట్టిపాటి రవి (తెదేపా)17. కందుల దుర్గేశ్ (జనసేన)18. గుమ్మిడి సంధ్యారాణి (తెదేపా)19. బీసీ జనార్దన్రెడ్డి (తెదేపా)20. టీజీ భరత్ (తెదేపా)21. ఎస్.సవిత (తెదేపా)22. వాసంశెట్టి సుభాష్ (తెదేపా)23. కొండపల్లి శ్రీనివాస్ (తెదేపా)24. మందిపల్లి రామ్ప్రసాద్ రెడ్డి (తెదేపా)

# ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం

## కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి - ఎస్. బాబా ఫక్రుద్దీన్




కడప, జూన్ 12 (తరణం ప్రతినిధి) 2024 జూన్ 1వ తేది నుండి 2024 జూన్ 31వ తేదీ నిర్బంధిత కార్మికుల రక్షణ మరియు పునరావాసం కార్యక్రమాలు మరియు ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా 2024 జూన్ 12వ తేదీన కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి – ఎస్. బాబా ఫక్రుద్దీన్ సూచనల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు మరియు లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారుల సహకారంతో "నిర్బంధిత కార్మికుల రక్షణ మరియు పునరావాసం కార్యక్రమాలకు" సంబంధించి మాసాపేట లో గల కమల్ ఆటో గ్యారేజ్, పెట్రోల్ బంకులు, షాపులు, తులసి కాంప్లెక్స్, ఆర్కే ఆటో వర్క్ షాప్ లు, బిస్మిల్లా నగర్ లలో లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి మరియు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు రెస్క్యూ మరియు ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ షాపు యజమానులు చిన్నపిల్లలతో పనులు చేయించుకోవడం చట్టరీత్యా నేరము, షాపులలో చిన్నపిల్లలతో పనులు చేయించుకోరాదు, వయసు ధ్రువీకరణ పత్రాలు తీసుకొని షాపులలో పని చేయించుకోవాలి, ఉచిత న్యాయ సహాయం మొదలగు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.మనోహర్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారులు మునిస్వామి శ్రీనివాసులు, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి సుభాష్, ఎల్ పి ఓ సునీత, పారా లీగల్ వాలంటరీలు శ్రీనివాసులు, విష్ణు, మహిళా పోలీసులు, షాపు యజమానులు మరియు కార్మికులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార వేడుకలు



(అనకాపల్లి. జూన్ 12,తరణం ప్రతినిధి)స్థానిక పాత 19వ వార్డు దిబ్బ వీధి శ్రీ శ్రీ నాగేంద్ర స్వామి కోవెల వద్ద తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వార్డులో తెలుగుదేశం జనసేన బిజెపి కార్యకర్తల సమక్షంలో స్వీట్లు పంపిణీ చేసి ఒకరికొకరు అభినందనలు తెలియజేసుకొని నారా చంద్రబాబునాయుడు వర్ధిల్లాలి నినాదాలు చేశామని పార్లమెంట్ కార్యదర్శి మల్ల గణేష్ తెలియజేశారు. ప్రజలు ఎంతో నమ్ముకుంటూ ఓట్లు వేసి చంద్రబాబు నాయుడు పై విశ్వాసం పవన్ కళ్యాణ్ పై నమ్మకం మోడీ సహకారంతో రాష్ట్ర అభివృద్ధి , అమరావతి రాజధాని, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు, ముఖ్యంగా పెన్షన్ 4000 రూపాయలు కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారని జూలై నెలలో 7000 రూపాయలు వస్తాయని చంద్రబాబుపై నమ్మకంతో ప్రజలు ఎదురు చూస్తున్నారని, చంద్రబాబు పవన్ కళ్యాణ్ పురందేశ్వరి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తారని ప్రజలందరకి నమ్మకం ఉందని, అన్ని కార్యక్రమాలు సజావుగా సాగుతాయని మల్ల గణేష్ రామకృష్ణఅన్నారు.ఈ కార్యక్రమంలో ఆళ్ల నాయుడు దొడ్డి నూక అప్పారావు పీలా రమణారావు మల్ల మోహన్ దాడి వాసు పొలిమేర దడేలు మద్దాల జగదీష్ మల్ల జగదీష్ మద్దాల వర దొడ్డి శ్రీనివాసరావు ఆళ్ల గోవిందా పీలా శ్యామ్ కోయిలాడ సత్యనారాయణ వీపు రాజు ద్రాక్షారపు జగన్ తదితరులు పాల్గొన్నారు.

# శివం శరణాలయంలో ఘనంగా చంద్రబాబు ప్రమాణ స్వీకార వేడుకలు



ఒంగోలు జూన్ 12 (తరణం బ్యూరో): ఎన్డీఏకూటమి అధికారంలోకి వచ్చి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా,పవన్ కళ్యాణ్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన శుభ సందర్భంగా బుధవారం సంతపేటలోని శివం శరణాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.శివం ఫౌండేషన్ ఆధ్వర్యంలో తొలుత కేకు కట్ చేసి నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిచేలా పాలన ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం నగరంలోని పలు ప్రాంతాల్లో శివం సంచార వాహనం ద్వారా 300 మందికి పైగా అనాధలకు అన్నదానం నిర్వహించారు.ఈ వేడుకలకు బీజేపీ మైనారిటీ మోర్చా సెల్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఖలీఫ్ తుల్లా భాషా, టిడిపి నగర కార్యదర్శి దాయినేని ధర్మ, టీడీపీ నేత చౌదరి, ప్రజా రచయిత డాక్టర్ మొగిలి దేవ, వడ్డెంపూడి సుజాత,శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి,మండవ సుబ్బారావు, కంది మురళి, శ్రీనివాస్ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.